COMMUNIST PARTY OF INDIA (MARXIST)
Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది: 15.09.2022

# తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తూ బీజేపీ చేస్తున్న మోసపూరిత ప్రకటనలు, చెత్తవాగుడును ఖండించండి

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులు నాయకత్వం వహించారు. బాంచన్ దొర అనే వారితో బందూకులు పట్టించి మూడువేల గ్రామాలను విముక్తి చేయించారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు స్వాధీనం చేసారు. జాగిర్దారు, జమీందారు నైజాం దుశ్చర్యలను, రజాకార్ దౌర్జన్యాలను ఎదిరించి పోరాడి 4,000 మంది బలిదానాలు అయిన చరిత్ర కమ్యూనిస్టులది. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర తెలుసుకోకుండా ఆ పోరాటాన్నే వక్రీకరించి మాట్లాడడం బీజేపీకి సరైందికాదని, ఇలాంటి తప్పుడు ప్రకటనలు, చెత్తవాగుడు మానుకోవాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

నిన్న టీవీ9లో బిజెపి నాయకుడు ప్రకాష్ రెడ్డి “కమ్యూనిస్టులు- రజాకార్లు కలిసి సభ జరిపారని, దానికి రాజ బహదూర్ గౌర్ హాజరయ్యారని, నైజాం రాష్ట్రం ప్రత్యేకంగా ఉండాలని అతను డిమాండ్ చేసినట్లు” తప్పుడు మాటలు మాట్లాడినారు. బ్రిటిష్ వారికి మరియు రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర గాడ్సే వారసత్వమైన బిజెపికి లేదు. రాచరిక వ్యవస్థను గొప్పగా చెప్పుకుంటూ, చత్రపతి శివాజీ లాంటి వారికి మతం రంగు పులుముతూ, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని మరియు తెలంగాణ విలీనాన్ని వక్రీకరిస్తున్నారు.

ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ, మనువాదాన్ని ముందుకు తెస్తున్నది. చరిత్రపై ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేస్తున్న బీజేపీ చర్యలను విజ్ఞులైన తెలంగాణ ప్రజలు గుర్తించాలని, తీవ్రంగా ఖండించాలని సీపీఐ(ఎం) కోరుతున్నది.

(తమ్మినేని వీరభద్రం)
రాష్ట్ర కార్యదర్శి